క్లుప్తంగా

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు బుక్స్ పంపిణీ



నోట్‌బుక్స్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని శాంతినగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, కౌన్సిలర్ కోదమగుండ్ల సరిత, కార్యదర్శి సైదిరెడ్డి, ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణరెడ్డి, విశ్వనాథ్, ప్రధానోపాధ్యాయురాలు మానస, అనసూయ ఉన్నారు.

పేద విద్యార్థికి చేయూత



క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ తరఫున ఆర్థికసాయం అందజేస్తున్న న్యాయమూర్తులు

నేరేడుచర్ల : మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన పేద విద్యార్థి శనగాని వంశీకి శుక్రవారం పెంచికల్‌దిన్నెలో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ తరఫున న్యాయమూర్తులు జిట్టా శ్యాంకుమార్, మారుతి ప్రసాద్‌ల చేతుల మీదుగా రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్ మాట్లాడుతూ.. వంశీ తండ్రి ఇతను చిన్నతనంలో ఉన్నప్పుడే మృతి చెందాడని, ప్రస్తుతం ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న వంశీ ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో తనతో పాటు తన మిత్రులంతా కలిసి చేయూతనందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సుంకరి ప్రదీప్తి తదితరులు ఉన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

కోదాడరూరల్ : కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షుడిగా మునగాల మండల కేంద్రానికి చెందిన బిషప్ డాక్టర్ జె.సుదర్శనం ఎన్నికయ్యారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బేతేలు గాస్పెల్ చర్చిలో పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రావణ్‌కుమార్, ఎలక్షన్ బోర్డు చైర్మన్ సాయిని జాకబ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.జోసెఫ్, ప్రధాన కార్యదర్శిగా రూఫస్‌నాయక్, ఉపాధ్యక్షులుగా రామారావు, షేక్ కోర్నేలి, జాయింట్ సెక్రటరీగా బి.గాబ్రియేలు, ట్రెజరర్‌గా పరంజ్యోతి, చీఫ్ కోఆర్డినేటర్‌గా ఆర్. జోసెఫ్‌రాజు, ఆర్గనైజర్‌గా ఏసుపాదం, గౌరవ సలహాదారుడిగా ఆర్.ప్రకాష్, కోఆర్డినేటర్‌గా జె.సామ్యేల్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లను ఎన్నుకున్నారు.

సోమయాజుల శాస్త్రికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

మఠంపల్లి : మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం దివంగత బ్రహ్మశ్రీ సోమయాజుల లక్ష్మీనృసింహశాస్త్రి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సోమయాజుల సూర్యనారాయణమూర్తిశాస్త్రి, గాయం రామచంద్రారెడ్డి, నర్సిరెడ్డి, సైదులుగౌడ్, వెంకటనారాయణ, ఎల్లయ్యగౌడ్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలను తొలగించొద్దని వినతి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రజక సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని పీర్ల చావిడి బజార్‌లో బతుకుదెరువు కోసం డబ్బాకొట్లు పెట్టుకున్న చేతివృత్తిదారుల దుకాణాలను తొలగించొద్దని కోరుతూ శుక్రవారం హుజూర్‌నగర్‌లో రజక సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, ఇందిరాల రాంబాబు, గూడెపు దీప, ఇందిరాల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



గరిడేపల్లి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ ఛత్రునాయక్



మునగాల : గణపవరంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

గరిడేపల్లి : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంఈఓ చత్రునాయక్ అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజమహేందర్, జానకిరాములు, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన హెచ్‌ఎంకు సన్మానం

మునగాల : మండలంలోని కొక్కిరేణిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ ఇటీవల బదిలీ కావడంతో శుక్రవారం పాఠశాల విద్యార్థులు, సహ ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే పాఠశాలకు బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ధరావత్ రవి, నిడిగొండ శంభయ్య, రావులపెంట వెంకన్న, ఇంటూరు హుస్సేన్, పాలపాటి రమేష్, వట్టెపు చిన సైదులు, రేఖ లింగయ్య, నందిగామ సైదులు, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, వెంకటరెడ్డి, ధనలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్యాంపు ఉన్నత పాఠశాలలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని క్యాంప్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అన్నపూర్ణ, సైదా, సునీల్, షమీమ్‌లను, కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు మహబూబీ, జానీ, వెంకటయ్య, చిన్నప్ప, ప్రియాంక, రవి, సత్యనారాయణలను పాఠశాలలో శాలువాలతో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణపవరంలోని ప్రాథమిక పాఠశాలలో..

మునగాల : మండలంలోని గణపవరంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు ఎం.సిద్ధార్థ, ఎస్‌జీటీ వి.వీరయ్యను విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు శాలువాలతో శుక్రవారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.జ్యోతి, ఎస్.శ్రీధర్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

చిలుకూరు : మండలంలోని పాలెఅన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మునగాల : సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులు



చిలుకూరు : బదిలీపై వెళ్లిన వారిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

హక్కులకు భంగం కలిగితే కోర్టును ఆశ్రయించాలి

● సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్

నేరేడుచర్ల : భూ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించాలని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామంలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో 'వ్యవసాయ చట్టాలు- రైతుల సంక్షేమం' పై జరిగిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. 100 రూపాయల విలువ గల ఏ భూమి అయినా రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పుడే చట్టపరంగా హక్కులు వస్తాయన్నారు. రిజిస్ట్రేషన్ అనంతరం మున్సిపాలిటీలు కాని, గ్రామ పంచాయతీల్లో కాని పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. భూ వివాదాల్లో ఘర్షణలకు పాల్పడవద్దని సూచించారు. భూమి వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 1975 సంవత్సరానికి ముందు పొందిన అసైన్డ్ భూమిని అమ్ముకునే అవకాశం ఉందని, ఆ తర్వాత ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూమిని కొనుగోలు చేస్తే ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందన్నారు. అసైన్డ్ భూమిని వంశపారపర్యంగా సాగు చేసుకునే హక్కు ఉందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురిగి సైదులు, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సుంకరి ప్రదీప్తి, రిటైర్డ్ న్యాయవాది కాల్వ శ్రీనివాస్‌రావు, సుంకరి క్రాంతికుమార్, సైదా హుస్సేన్, పాలకీడు ఎస్‌ఐ లక్ష్మీనరసయ్య, మాధవరెడ్డి, వెంకటరమణారెడ్డి, నరసయ్య, గ్రామ కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్‌రావు, ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్‌రావు, న్యాయవాదులు, స్థానికులు ఉన్నారు.

కోర్టు భవన నిర్మాణ పనులు ప్రారంభం



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్జి శ్యాంసుందర్

కోదాడరూరల్ : కోదాడలో నిర్మిస్తున్న కోర్టు భవనం రాష్ట్రంలోనే మోడల్‌గా నిలవాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యాంసుందర్ అన్నారు. కోదాడ పట్టణంలో రూ.25 కోట్లతో నూతనంగా చేపట్టిన కోర్టు భవన సముదాయ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. నూతన కోర్టు భవన నిర్మాణంతో న్యాయవాదులకు, కక్షిదారులకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రాంరెడ్డి, సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఎలకా సుధాకర్ రెడ్డి, దేవబత్తిని నాగార్జునరావు, కేఎల్ఎన్ ప్రసాద్, తమ్మినేని హనుమంతరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, మేకల వెంకట్రావ్, బొబ్బా కోటిరెడ్డి, పాలేటి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



రుణాల చెక్కులు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జక్కుల నరేందర్

హుజూర్‌నగర్ : ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక రుణం కింద గేదెలు పొందిన యల్లావుల నాగలక్ష్మికి రూ 4,37,500లు, కుక్కడపు రామయ్యకు రూ 4,50,000ల విలువ గల రుణాల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు జక్కుల మల్లమ్మ, ఇందిరాల లక్ష్మి, కందుల పద్మ, మీసాల శ్యాంసుందర్, గోసుల శ్రీను, కటారి శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, దుగ్గి బ్రహ్మం, భూక్య లచ్చిరాంనాయక్, సీఈఓ నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది విధులకు హాజరు

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలోని పల్లె దవాఖానాకు డాక్టర్, సిబ్బంది సక్రమంగా హాజరు కాకపోవడం, ఓ ఆశా వర్కర్‌కు బదులు ఆమె కూతురు విధులు నిర్వహిస్తుండడంపై 'తల్లికి బదులు విధులకు కూతురు' అనే శీర్షికతో శుక్రవారం సాక్షిలో వచ్చిన కథనానికి వైద్య శాఖ అధికారులు, సిబ్బంది స్పందించారు. శుక్రవారం డాక్టర్, ఇద్దరు ఏఎన్ఎమ్‌లు, ఇద్దరు ఆశా వర్కర్లు విధులకు హాజరై వైద్య సేవలు అందించారు. ఆశావర్కర్ తను కూతురును విధులకు పంపడంపై పులువురు గ్రామస్తులు ఆమెను ప్రశ్నించగా తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో తన కూతురును వైద్యశాలకు పంపించానని ఇలాంటి పొరపాటు మరోసారి జరగకుండా చూస్తానని వారికి ఆమె సమాధానం చెప్పినట్లు తెలిసింది.



చెన్నారిగూడెం పల్లె దవాఖానాలో వైద్యం చేస్తున్న డాక్టర్

వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుంటే చర్యలు



హుజూర్‌నగర్ : నంబర్ ప్లేట్ లేని బైక్‌లను పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

హుజూర్‌నగర్ : వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ చరమంద రాజు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని 29 వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. సీఐ మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్సు కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని అన్నారు. కొత్తగా అమలులోకి వచ్చిన న్యాయ చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ ముత్తయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

కోదాడరూరల్ : నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని పట్టణ సీఐ రాము హెచ్చరించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని పలు వాహనాలకు చలాన్లు విధించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని, వాహనాల పత్రాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు.

లిఫ్టు మరమ్మతులకు రూ.30లక్షలు మంజూరు



నడిగూడెం శివారులోని ఎల్-34 ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న డీఈ ఆనంద్‌బాబు

నడిగూడెం: మండల కేంద్రం శివారులో ఉన్న ఎల్-34 ఎత్తిపోతల పథకం మరమ్మతులకు ప్రభుత్వం రూ.30లక్షలు మంజూరు చేసినట్లు నీటిపారుదల శాఖ డీఈ ఆనంద్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన ఎత్తిపోతల పథకాన్ని సందర్శించి మాట్లాడారు. మరమ్మతు పనుల కోసం త్వరలో టెండరు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఈ దుర్గయ్య ఉన్నారు.

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో శుక్రవారం శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, నిత్యహోమం, మూల విరాట్‌కు పంచామృతాభిషేకం జరిపారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు మహోత్సవం చేపట్టిన తర్వాత కల్యాణతంతు పూర్తి చేశారు. శ్రీస్వామి అమ్మవార్లను గరుడవాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న చైర్‌పర్సన్ ప్రమీల

కోదాడరూరల్ : ప్రతిఒక్కరూ ఎంతో కొంత ఖర్చు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని అశోక్‌నగర్‌లో గల శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల కేంద్రంలో తమ కుమార్తె రవళి జన్మదినం సందర్భంగా అన్నదానం చేశారు. గజన్‌మోహన్‌రావు, నరసయ్య ఉన్నారు.

పోరాటాలతో ప్రజా సమస్యలు పరిష్కారం

గరిడేపల్లి : పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని త్రిపురం వెంకటరెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన మండల నిర్మాణ విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయంటే కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక కార్మిక చట్టాలను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, త్రిపురం సుధాకర్‌రెడ్డి, కంబాల శ్రీనివాస్, మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, మామిడి శ్రీనివాస్, చేవ వెంకన్న, కుందూరు వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, ప్రతాని సైదులు, ఆంజనేయులు, ఈశ్వరాచారి, నాగయ్య పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో దోపిడీని అరికట్టాలి

మునగాల : కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీకి అరికట్టాలని బీసీ యువజన సంఘం నియోజకవర్గ నాయకుడు గడ్డం లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల దోపిడీపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాం, షూస్ విక్రయించకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. అర్హత కలిగిన జర్నలిస్టుల పిల్లలకు సైతం ఫీజులో రాయితీ కల్పించేందుకు ప్రైవేటు పాఠశాలలో సుముఖత చూపడం లేదని తెలిపారు. బీసీ సంఘం నాయకులు ఎం.మహేష్, గడ్డం నతీష్, రాంబాబు, నరేష్, గోపి పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన తహసీల్దార్



నారాయణపురంలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ ధృవకుమార్

చిలుకూరు : కోదాడ సివిల్ సప్లై గోదాము నుంచి చిలుకూరు మండలంలోని రేషన్ షాపులకు ఈ నెల వచ్చిన పీడీఎస్ బియ్యం దొడ్డుగా, ఎరుపు రంగులో ఉన్నాయని, బియ్యంలో పురుగులు ఉన్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తుండడంపై శుక్రవారం సాక్షి పత్రికలో 'అధ్వానంగా రేషన్ బియ్యం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లోని రేషన్ దుకాణాలను తహసీల్దార్ ధ్రువకుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపుల్లోని స్టాక్ రిజిస్టర్లు, బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రేషన్ షాపులను తనిఖీ చేసినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం రేషన్ దుకాణాలను నిర్వహించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం బేతవోలులోని రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, మంజుల, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు



గరిడేపల్లి : రాయినిగూడెంలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్‌రూరల్ : రేషన్ బియ్యాన్ని పేదలకు పంపిణీ చేయకుండా పక్కదారి పట్టిస్తే సంబంధిత డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆర్డీఓ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని గోపాలపురంలో రేషన్ దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఆయన వెంట ఆర్ఐ సూర్యనారాయణ, పలువురు అధికారులు, తదితరులు ఉన్నారు.

రాయినిగూడెంలో రేషన్ దుకాణం తనిఖీ

గరిడేపల్లి : మండలంలోని రాయినిగూడెం గ్రామంలోని రేషన్ దుకాణాన్ని ఆర్డీఓ శ్రీనివాసులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు బియ్యం పంపిణీలో సమయపాలన పాటించాలని, రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే 6 ఏ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో డీటీసీఎస్ రాజశేఖర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

మునగాల : మండలంలోని కృష్ణానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రేషన్ దుకాణాన్ని శుక్రవారం తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ రాధారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలి



మునగాల : బరాఖత్‌గూడెంలో వన మహోత్సవంలో పాల్గొన్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ, ఎంపీడీఓ

మునగాల : ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష కోరారు. వన మహోత్సవంలో భాగంగా మండలంలోని బరాఖత్‌గూడెం, కృష్ణానగర్‌లో మునగాల ఎంపీడీఓ, ఉపాధి ఏపీఓతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. గ్రామాల శివారులోని సంపద వనాలను పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని మురుగు కాలువలను స్థానిక సిబ్బందితో శుభ్రం చేయించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ అన్నారు. శుక్రవారం డ్రై డేలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలోని 8, 9 వార్డుల్లో దోమల నివారణకు టెమిఫాస్ మందు పిచికారీని పరిశీలించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సౌజన్య ధనుంజయ్, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, జవాన్ సీతారాములు, ఆశా కార్యకర్తలు, ఆర్పీలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలి

మఠంపల్లి : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు చూడాలని ఎంపీడీఓ పి.ఆంజనేయులు అన్నారు. మండలంలోని రఘునాథపాలెంలో కొద్ది రోజులుగా గ్రామస్తులు డయేరియాతో ఇబ్బందులు పడుతుండటంతో ఆయన శుక్రవారం గ్రామానికి వెళ్లి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వీధుల్లో బ్లీచింగ్ చల్లించారు. ఆశా వాలంటీర్లు చేస్తున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ప్యూరీఫైడ్ వాటర్ ప్లాంటును తనిఖీ చేచారు. నిత్యం ప్లాంటును పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం బక్కమంతులగూడెంలో పారిశుద్ధ్య పనులు, మంచినీటి సరఫరాను పరిశీలించారు. కార్యదర్శులు మౌనిక, రాజు, జూనియర్ అసిస్టెంట్ మట్టయ్య, ఆశా వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

నేరేడుచర్ల : పరిపరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటునే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో డ్రైడే- ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, ఎస్‌కే షహనాజ్ బేగం , తాళ్లూరి సాయి, కొదమగుండ్ల సరిత, బాణోతు లలిత, నూకల సుగుణమ్మ, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పారిశుద్ధ్యం మెరుగు పరచాలి

చిలుకూరు : గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని ఎంపీడీఓ గిరిబాబు సూచించారు. శుక్రవారం చిలుకూరు మండలంలోని సీతారాంపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులు, నర్సరీని పరిశీలించారు. గ్రామ పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. జీపీ రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అవినాష్‌రెడ్డి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

నడిగూడెం : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని మండల ప్రత్యేక అధికారి పి.సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్యంపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హేమామాలిని, ఎంపీడీఓ ఇమామ్, ఎంపీఓ దుర్గాప్రసాద్, ఏపీఓ శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

లైనింగ్ పనుల పరిశీలన

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ నిర్మాణ పనులను శుక్రవారం ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య, ఓయూ జేఏసీ నాయకుడు సోమగాని నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వ పనులను నాణ్యతతో చేపట్టేలా అధికారులు పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వీరభద్రం, సైదులు పాల్గొన్నారు.

క్లోరినేషన్ చేయాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణం, పరిసర గ్రామాల్లో ఇటీవల విష జ్వరాలు, డెంగీ, టైఫాయిడ్ జ్వర కేసులు నమోదవుతున్నందున అధికారులు వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని టీపీసీసీ నాయకుడు సాముల శివారెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని ఆయన కోరారు.

ఆరోగ్య కేంద్రం పరిశీలన

గరిడేపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ చంద్రశేఖర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులు, స్టాక్ రిజిస్టర్, ఓపీ రిజిస్టర్ సరిగా లేకపోవడంతో వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది పని తీరుపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృత్తి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.